క్లుప్తంగా

ప్లాస్టిక్ సంచులతో పర్యావరణ రక్షణ



గుడ్డ సంచులను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

పర్చూరు (చినగంజాం): ప్లాస్టిక్ సంచులు వీడి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ పరిరక్షణకు గుడ్డ సంచులను వినియోగించాలని పర్చూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం నాగులపాలెం వాటర్ ప్లాంట్ వద్ద గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచుల కవర్లను నిషేధించి గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆర్సీసీ అధ్యక్షుడు పోత్రు రాఘవయ్య, క్లబ్ కార్యదర్శి పంబి సదానంద రెడ్డి, సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, పాబోలు వెంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలకు నోటీసులు

మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్లలోని సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాలను మూసివేయాలంటూ విద్యాశాఖ అధికారి బుధవారం పాఠశాల కరస్పాండెంట్ నోటీసులు అందజేశారు. ఎంఈవో వివరాల మేరకు.. ఇదే పాఠశాలలో పీఈటీగా పనిచేసిన మస్తాన్‌వలి తన జీతభత్యాల విషయంలో హైకోర్టును ఆశ్రయించాడు. ఈక్రమంలో హైకోర్టు పాఠశాలను మూసివేయించాలంటూ విద్యాశాఖకు ఆదేశాలను జారీ చేసింది. ఆమేరకు ఆర్జేడీ ఆదేశాల మేరకు తాను పాఠశాల కరస్పాండెంట్‌కు నోటీసులు అందజేసినట్లు ఎంఈవో తెలిపారు. పాఠశాల రికార్డులను ఆడిట్ కోసం ఆ పాఠశాల హెడ్ ఆఫీసుకు పంపామని, కొద్ది రోజుల్లో రికార్డులను స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపారు.

పెన్షనర్ల ఇబ్బందులు

జే.పంగులూరు: మండల పరిధిలోని 21 గ్రామాల వివిధ పింఛన్‌దారులు బుధవారం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముందస్తు సమాచారం లేక, గత నెల మాదిరిగానే ఈ నెల కూడా సచివాలయం వద్ద పింఛన్ ఇస్తారని వృద్ధులు సచివాలయాల వద్దకు వచ్చారు. అధికారులు మీలో కొంత మందికి ఆధార్‌కి లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి పింఛన్ డబ్బులు జమయ్యాయని తెలిపారు. మీరు మీ బ్యాంక్ ఖాతాలో చూసుకోవాలని చెప్పడంతో వెనుతిరిగారు. దివ్యాంగులు, రోగులు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మాత్రమే ఇంటి వద్ద పింఛన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని 21 గ్రామాల్లోని 14 సచివాలయాల పరిధిలో 8026 మంది వివిధ రకాల పింఛన్‌దారులు ఉన్నారు. 8026 మందికి రూ. 2.34 కోట్లు ప్రతి నెల ఇవ్వాల్సి ఉంది. వాటిలో 6054 మందికి బ్యాంక్ ఖాతాల ద్వారా రూ. 1.82 కోట్లు పింఛన్ లబ్ధిదారుల ఖాతాలో జమచేయబడ్డాయి. మిగిలిన 1942 మందికి రూ. 52.38, లక్షలు ఇంటి వద్ద లబ్ధిదారులకు అందిస్తున్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్న ప్రతినిధులు

చీరాల అర్బన్: చీరాల ప్రింటర్స్, బైండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు నక్కల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చీరాలలోని ప్రింటర్స్, బైండర్ల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.బాబు అరవింద్, కోశాధికారి కె.నాగేశ్వరరావు, పలువురు ప్రింటింగ్ ప్రెస్‌ల యజమానులు, బైండర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే గ్రామ స్వరాజ్యం



చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మార్టూరులో ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీ దీపక్, నాయకులు



వలపర్ల ముస్లిం కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

యద్దనపూడి/మార్టూరు/చినగంజాం/కారంచేడు: వైఎస్సార్ సీపీతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రం యద్దనపూడి ఎస్సీ కాలనీలో ఎంపీపీ పులగం రజనీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అబద్ధపు హామీలిస్తూ కూటమి పేరుతో మోసగించేందుకు వచ్చే టీడీపీ నాయకులు చెప్పే మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐమాల శాంసన్, మాజీ సొసైటీ చైర్మన్ నల్లపునేని వీరయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

➤ కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు ఆధ్వర్యంలో సాయంత్రం మండల కేంద్రం కారంచేడు బందెలదొడ్డి బజారు, పెదబజారు సెంటర్, పోలీస్‌స్టేషన్ రోడ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పర్చూరు ఎమ్మెల్యేగా బాలాజీని, ఎంపీ నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, దగ్గుబాటి రామన్న, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, షేక్ మీరయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



యద్దనపూడిలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

➤ మండల కేంద్రమైన చినగంజాంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చినగంజాంలోని ఉప్పుకొఠార్ రోడ్, మెయిన్‌రోడ్, పోస్టాఫీస్ రోడ్, బ్రాహ్మణ బజార్ తదితర ప్రాంతాలలో వారు పర్యటించి గడపగడపకు వెళ్లి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమోపు పద్మప్రియ, సుబ్బారెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, అమరా శ్రీనివాసరావు, వాటుపల్లి బలరామయ్య, ఏ శ్రీనివాసరెడ్డి, దానియేలు, స్టాలిన్, ఎస్ చంద్రశేఖర్, షేక్ సైదా, కరిముల్లా, పవన్, కే రామయ్య, కే బ్రహ్మయ్య, తిమోతి తదితరులు పాల్గొన్నారు.



కారంచేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు

➤ మార్టూరు మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించడంతో పార్టీ కేడర్‌లో హుషారు మొదలైంది. మార్టూరు గ్రామంలోని తూర్పుబజారులో బుధవారం రాత్రి పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ సోదరుడు, యడం లక్ష్మీ దీపక్ ఆధ్వర్యంలో మండల నాయకులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు. మండలంలో రెండో పెద్ద గ్రామమైన వలపర్లలో పార్టీ నాయకులు ఐకమత్యంగా కలిసి బుధవారం రాత్రి భారీ స్థాయిలో ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో వలపర్ల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫ్యాన్ గాలికి సైకిల్ గల్లంతవ్వాలి



ప్రజలకు అభివాదం చేస్తూ ఇంటింటికి తిరుగుతున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

ఇంకొల్లు (చినగంజాం): రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మండలంలోని తాటిపర్తి వారిపాలెం, గంగవరం గ్రామాల్లో మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు కుంకుమతో బొట్టు పెట్టి హారతులు ఇచ్చారు. ఆయన ప్రచార రథానికి గుమ్మడికాయతో దిష్టి తీశారు ఆయన గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో ప్రచార రథంపై ప్రధాన వీధుల్లో పర్యటించిన అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి, భద్రారెడ్డి

అద్దంకి రూరల్: రాజ్యసభ సభ్యుడు, రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో భద్రారెడ్డి భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమ కుటుంబం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల, పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ముప్పనేని శ్రీను, నాగబోయిన తిరుపతయ్య, బాచిన ఆంజనేయులు, ఖాశీ, అజీల్, ముప్పాళ్ల సాంబయ్య, కొణతం రామాంజినేయులు, బొల్లా పోలయ్య, బొల్లా రాముడు, గుడిపాటి బద్రి, గుడిపాటి శ్రీనివాసరెడ్డి, సోము ఆదిరెడ్డి, గుడిపాటి సుబ్బారెడ్డి, బాజి, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో..

మేదరమెట్ల: మండల కేంద్రమైన మేదరమెట్లలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు మండల, గ్రామ, వైవీ సుబ్బారెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



పంగులూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మేదరమెట్లలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

మార్టూరు: మండలంలోని ఇసుకదరిశి గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు బుధవారం చీరాలలోని పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజి సమక్షంలో అధికార వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ నాయకులు ఎంపిటిసి గోరంట్ల లక్ష్మీ నారాయణ వినుకొండ సుధాకర్ మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ సైదా, షేక్ మహమ్మద్, బుల్లా కోటయ్యల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మైనారిటీ ఎస్సీ వర్గాల వారు పార్టీలో చేరారు. వారిలో మాజీ ఎంపీటీసీ షేక్ షేఫీ, షేక్ నాగూర్ వలి, దస్తగిరి, రఫి కరిముల్లా, ఉయ్యాల వెంకట్రావు, జొన్నలగడ్డ సోమయ్య, అడవి రాజు, మరియ దాసు, తదితరులకు బాలాజి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మార్టూరు మండలం జొన్నతాళి గ్రామంలో ఎన్నికల పర్యటనలో భాగంగా జొన్నతాళి గ్రామానికి చెందిన ఎస్టి సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాల వారు బాలాజీ సమక్షంలో చేరారు. గ్రామ పార్టీ నాయకులు నాగిరెడ్డి, రోశిరెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్టి కాలనీకి చెందిన ఉయ్యాల సురేష్, వీరమ్మ, రమాదేవి, శ్రీను, భూ దేవి, రవీంద్ర, గోవిందు, పాలపత్తి శ్రీను, యశోద, గోపి తదితర 20 కుటుంబాలకు చెందిన 44 మందికి బాలాజీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని వారితో బాలాజీ అన్నారు.



జొన్నతాళిలో బాలాజీ సమక్షంలో పార్టీలో చేరిన ఎస్టీ కాలనీ వాసులు

చంద్రబాబు మేనిఫెస్టో మోసాల పుట్ట



కొప్పరపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఆదిలక్ష్మీ



కశ్యాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

● ఎన్నికల ప్రచారంలో హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

బల్లికురవ: చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అమలుకు సాధ్యం కాని హామీలతో మేనిఫెస్టో ప్రకటించారని.. అద్దంకి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మీ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయలేదని ఈ సారి కూడా బీజేపీ ప్రమేయం లేకుండానే మోసాల పుట్టతో మెనిఫెస్టో ప్రకటించారన్నారు. మే13న జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా హనిమిరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ఇంటింటికి బుక్ లెట్ అందజేస్తు ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీపీ బదుగు శ్రీలక్ష్మీ, సర్పంచ్ వీ. అమల అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు కె.ఆదెమ్మ, మాజీ సర్పంచ్‌లు మేకల అంజిరెడ్డి, ప్రత్తిపాటి అక్కయ్య, స్థానిక నేతలు కోయలమూడి ఏసుబాబు, ప్రత్తిపాటి లక్ష్మయ్య, బండారు పిచ్చయ్య, కుంచపు శ్రీను, కంభంపాటి నాగయ్య, గన్నమనేని సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి): ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అద్దంకిలో చిన హనిమిరెడ్డిని, ఎంపీగా నందిగం సురేశ్‌ను గెలిపించాలని మండల నాయకుడు కైపు మహేశ్‌రెడ్డి భార్య కైపు సుష్మ మండలంలోని అడవిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

జే పంగులూరు: మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, త్రివేస్ కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో కశ్యాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి హనిమిరెడ్డి గెలుపునకు సహకరించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి నరేంద్ర, వెల్ది సుబ్బారావు, కందిమళ్ల గంగాధర్, తెలగతోటి జాన్, తెలగతోటి బుజ్జి, మోషు, డేగల వెంకట్రావు, పిల్లి అకిల్ పాల్గొన్నారు.



అడవిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న కైపు సుష్మ

వెంకటేష్‌ను గెలిపించే బాధ్యత మీదే

● ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

వేటపాలెం: సంక్షేమ పథకాలన్నీ తిరిగి అమలు కావాలంటే వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండలంలోని దేశాయిపేట పంచాయతీ శాంతి నగర్‌లో కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి ఈ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగి మేలు, అభివృద్ధిని గూర్చి వివరించారు. మీరు వేసే ఓట్లు మన పిల్లలు, మన భవిష్యత్‌కు మేలు చేసేలా ఉండాలన్నారు. ఫ్యాన్ గుర్తుపె రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ, మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, మాజీ ఎంపీపీ చల్లా జనార్ధన్, కర్ణ లక్ష్మ రావు, బట్ట శ్రీను, రాంబాబు, వెంకటేశ్వరరావు, పాపారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బండారు విజయ్, అనిల్ , శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, రాజశేఖర్, మల్లీ వైష్ణవి, కౌన్సిలర్ స్వాతి, మార్పు బాలే, వాసిమళ్ల బ్రదర్స్ పాల్గొన్నారు.



దేశాయిపేట ఇంటింటి ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి, కుటుంబ సభ్యులు

పొలాలన్నీ హలాల దున్నీ..



చీరాలోని ముంతావారి సెంటర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు

చీరాల/మార్టూరు/వేటపాలెం: కార్మికులు, కర్షకులు, శ్రామికుల పండుగ అంతర్జాతీయ మేడేను బుధవారం చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో వేడుకగా జరుపుకున్నారు. కార్మికులు జెండా ఆవిష్కరించి కార్మిక లోకం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.



వేటపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న రిక్షా కార్మికులు



మార్టూరులో మాట్లాడుతున్న కార్మిక నాయకులు

ఫ్యాన్ జెండా ఎగరడమే మన లక్ష్యం



అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డిని కలిసిన ఎస్ఎన్ కాలనీవాసులు



సర్పంచ్ ఎంపీటీసీలకు సంఘీభావం తెలిపిన నేతలు

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసేదే చెప్తారు.. చెప్పిందే చేస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉందని ఆ పార్టీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు సర్పంచ్ పసల అంజలి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆపంచాయతీలోని సుజాత నగర్ కాలనీకి చెందిన మేదర రాజేష్, దేవ, కె.జయరావ్, కిషోర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలోని యువత హనిమిరెడ్డిని కలిసి సంఘీభావంతో విజయానికి కృషిచేస్తామని ప్రకటించారు. అద్దంకి ఫ్యాన్ తిరిగేలా కష్టపడి పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.

హనిమిరెడ్డి వెంటే మేము..

అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి మండలంలోని వైదన సర్పంచ్, ఎంపీటీసీ, సొసైటీ అధ్యక్షుడు మేడా జయలక్ష్మీ, నక్కా పార్వతి, గాలం అంజయ్య తెలిపారు. తమ పార్టీలోని తోట సురేష్, గడ్డం వేణులను టీడీపీ నేతలు మాయమాటలతో ప్రలోభాలకు గురిచేసి బలవంతంగా కండువాలు కప్పారన్నారు. ఈ విషయాన్ని తమకు అనుకూలమైన ఎల్లో మీడియాలో ప్రచురించారని.. తమకు బలవంతంగా కండువాలు వేశారని వైఎస్సార్ సీపీని వీడేది లేదని ప్రకటించారు. హనిమిరెడ్డి విజయానికి కృషిచేస్తామని చెప్పారు. పార్టీ స్థానిక నేతలు మేడా శివదుర్గా, కాసా రాంబాబు ఉన్నారు.